నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
04.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

ఎడెల్‌గివ్ హురున్ ఇండియా ఫిలాంత్రపీ జాబితా-2023 నవంబర్ 2న విడుదలైంది. ఇందులో శివ్ నాడార్ కుటుంబం రూ.1,899 కోట్లు దానంతో మొదటి స్థానంలో నిలిచింది. అజీమ్ ప్రేమ్‌జీ ఫ్యామిలీ (రూ.1774 కోట్లు) 2, ముకేశ్ అంబానీ ఫ్యామిలీ (రూ.376 కోట్లు) 3, కుమార్ బిర్లా ఫ్యామిలీ (రూ.287 కోట్లు) 4, గౌతం అదానీ ఫ్యామిలీ (రూ.285 కోట్లు) 5,

### దాతృత్వ జాబితా

బజాజ్ ఫ్యామిలీ (రూ.264 కోట్లు) 6, అనిల్ అగర్వాల్ ఫ్యామిలీ (రూ.241 కోట్లు) 7, నందన్ నిలేకని (రూ.189 కోట్లు) 8, సైరస్, అదార్ పూనావాలా (రూ.179 కోట్లు) 9, రోహిణి నిలేకని (రూ.170 కోట్లు) 10వ స్థానాల్లో ఉన్నారు. ఇది 10వ జాబితా. గత ఐదు వార్షిక జాబితాల్లో నాడార్, ఆయన కుటుంబమే మూడుసార్లు ప్రథమ స్థానంలో ఉండటం గమనార్హం.

# నిత్య సాధనతో.. జయం నిశ్చయం

## ఎస్‌బీఐ క్లర్క్స్-2023 ప్రిపరేషన్ ప్లాన్

- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) క్లరికల్ పరీక్ష కోసం ప్రిపేరవుతున్న అభ్యర్థులు ముందుగా సిలబస్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలి. 5-6 ప్రశ్నలు వచ్చే అంశాలను గుర్తించి వాటికి సంబంధించిన అన్ని విధానాలను బాగా ఔపోసన పట్టాలి. తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు సాధించగలిగే చాప్టర్లను ఎంచుకొని సాధన చేయాలి. బ్యాంక్ పరీక్షల్లో అర్థమెటిక్, రీజనింగ్‌తో పాటు ఇతర సబ్జెక్టులైన ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్‌లకు కూడా నిర్దిష్ట సమయాన్ని కేటాయించి చదవాలి.
- ప్రిపరేషన్‌లో అన్ని సబ్జెక్టులకు సమాన సమయ పాలన చేయడం వల్ల ఎస్‌బీఐ పరీక్షలో మంచి మార్కులు సాధించి విజేతలుగా నిలుస్తారు.
- ఎస్‌బీఐ క్లర్క్ పరీక్షలు జనవరి, ఫిబ్రవరిల్లో నిర్వహిస్తారు. ఈ రెండు నెలల సమయం పూర్తిగా ప్రిపరేషన్‌కే కేటాయించాలి. సమయం తక్కువగా ఉంది. కాబట్టి చాప్టర్ వైజ్ ప్రిపరేషన్‌తో పాటు మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేస్తే మంచి ఫలితం లభిస్తుంది. నిత్యం సాధన చేయడం వల్ల ఎస్‌బీఐ క్లర్క్ పరీక్షపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది. మన ప్రిపరేషన్‌ను బట్టి మెయిన్స్ పరీక్షలో ఎన్ని ప్రశ్నలు చేయగలం, ఎన్ని మార్కులు సాధించగలం అనేది సాధనతోనే అర్థమవుతుంది. దీంతో మెరిట్ మార్కుల కోసం ఇంకెంత సాధన చేయాలో అవగాహన ఏర్పడుతుంది. నిత్యసాధకుడు మాత్రమే విజయం సాధించగలడు అనే సూత్రాన్ని మరవకూడదు.
- బ్యాంక్ ఉద్యోగం సాధించాలంటే తపనతో పాటు హార్డ్ వర్క్, స్మార్ట్ వర్క్ కూడా జోడించి చదివితే విజయం సొంతం అవుతుంది.

## విభాగాలవారీగా..

1) **న్యూమరికల్ ఎబిలిటీస్/ క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్**

- ఎస్‌బీఐ క్లరికల్ అభ్యర్థులు ముందుగా గమనించాల్సింది ప్రిలిమ్స్, మెయిన్స్‌లో సిలబస్ వ్యత్యాసం. ప్రిలిమ్స్‌లో న్యూమరికల్ ఎబిలిటీస్, మెయిన్స్‌లో క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ వంటి విభాగాలు ఉంటాయి. ప్రిలిమ్స్ కోసం క్యాలిక్యులేషన్స్ టాపిక్స్‌పై దృష్టిపెట్టాలి. 60 శాతం ప్రశ్నలు సింప్లిఫికేషన్స్, నంబర్ సిరీస్, తప్పు సంఖ్య సిరీస్, సరళీకరణ, అంకగణితం, డేటా ఇంటర్‌ప్రిటేషన్స్ (బార్, వెన్‌గ్రాఫ్స్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్ వంటి అంశాల నుంచి వస్తాయి.
- ఇతర అంశాలైన లాభ-నష్టాలు, శాతాలు, యావరేజెస్, రేషియో అండ్ ప్రపోర్షన్స్, టైమ్ అండ్ వర్క్స్, సింపుల్ అండ్ కాంపౌండ్ ఇంట్రస్ట్ వంటి వాటిపై కూడా ఫోకస్ చేయాలి.
- మెయిన్‌లో కూడా సంఖ్య సామర్థ్యం అంశాలతో పాటు క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ భాగం నుంచి అధిక ప్రశ్నలు వస్తాయి. డేటా ఇంటర్‌ప్రిటేషన్స్ నుంచి 20-25 ప్రశ్నల వరకు వస్తాయి. ఈక్వేషన్స్ నుంచి 4-5, ప్రాబబిలిటీ నుంచి 4-5 వరుసగా 30 ప్రశ్నలు కేవలం 3-4 చాప్టర్ల నుంచే వస్తాయి. శాతాలు, లాభ-నష్టాలు, నిష్పత్తి, సమయం-దూరం, పని, మిశ్రమాలు, భాగస్వామ్యం, వడ్డీ, త్రికోణమితి, వృత్తాలు, త్రిభుజాలు వంటివి కూడా బాగా ఔపోసన పట్టాలి.
- క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అనేది బ్యాంక్ పోటీ పరీక్షల్లో అంతర్భాగమైన విభాగం. ఇది అభ్యర్థి గణిత, విశ్లేషణాత్మక సామర్థ్యాన్ని పరీక్షిస్తుంది. తగిన సమయంలో జవాబును గుర్తించగలిగినవారికే ఉద్యోగం వస్తుంది. కాబట్టి ఈ విభాగానికి ఎక్కువ సమయాన్ని కేటాయించి ప్రిపేర్ కావాలి.

2) **రీజనింగ్ ఎబిలిటీస్**

- ఈ విభాగం ప్రిలిమ్స్, మెయిన్స్‌లలో కామన్ సబ్జెక్ట్. బ్యాంక్ పోటీ పరీక్షల్లో రీజనింగ్‌కు ఒక ప్రత్యేకత ఉంది. సాధారణంగా వచ్చే రీజనింగ్ అంశాలతో పాటు లాజికల్-అనలిటికల్ రీజనింగ్ వంటివి కూడా జోడించి ఈ పరీక్షల్లో అడుగుతుంటారు. ఎస్‌బీఐ క్లర్క్-2023 కోసం రీజనింగ్ నుంచి కాస్త కఠినస్థాయి ప్రశ్నలే ఎక్కువ వస్తాయి. కాబట్టి అభ్యర్థి 5-6 టాపిక్స్‌పై పట్టు సాధిస్తే 90 శాతం మార్కులు వచ్చినట్లే.
- ప్రిలిమ్స్, మెయిన్స్ కలిపి ప్రిపేర్ అయితే సమయం ఆదా అవడంతో పాటు మెరిట్ మార్కులు పొంది విజయం సాధించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ విభాగం నుంచి ఆల్ఫాబెట్, సిరీస్, కోడింగ్-డికోడింగ్, వర్డ్ డికోడింగ్, ర్యాంకింగ్, రక్త సంబంధాలు, డైరెక్షన్ టెస్ట్, కోడెడ్-ఇన్‌ఈక్వాలిటీస్, సిలాజిసమ్స్, ఇన్‌పుట్-అవుట్‌పుట్, అనాలజీ, స్టేట్‌మెంట్ ఆధారిత ప్రశ్నలు వస్తాయి.
- మెయిన్స్‌లో 60 శాతం మార్కులు సీటింగ్ అరెంజ్‌మెంట్స్, పజిల్స్ వంటి వివిధ మోడల్స్ నుంచి ప్రశ్నలు వస్తాయి. ఇతర అంశాల నుంచి 40 శాతం ప్రశ్నలు ఉంటాయి.
- ఎస్‌బీఐ క్లరికల్ పరీక్షలో సాధారణంగా కఠినస్థాయి ప్రశ్నలే అధికంగా ఉంటాయి. రీజనింగ్ విభాగంలో కంటెంట్ ఆధారిత చాప్టర్ల నుంచి కచ్చితంగా ప్రశ్నలు ఉంటాయి. కాబట్టి ముందుగా అభ్యర్థులు ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించాలి. ఇంగ్లిష్ పదాలు, వాటి అర్థాలపై ఫోకస్ చేస్తే రీజనింగ్ చాప్టర్‌పై పట్టు సాధించవచ్చు.

3) **కంప్యూటర్ ఆప్టిట్యూడ్**

- ఇది మెయిన్స్ పరీక్షలో మాత్రమే ఉండే విభాగం. ఇది రీజనింగ్‌తో కలిపి ఉంటుంది. 15-20 ప్రశ్నల వరకు ఉంటాయి. కంప్యూటర్స్ కోసం బేసిక్స్, జనరేషన్స్ ఆఫ్ కంప్యూటర్స్, ఇన్‌పుట్-అవుట్‌పుట్ విభాగాలు, సాఫ్ట్‌వేర్-హార్డ్‌వేర్, లాంగ్వేజెస్ చదవాలి.
- బ్యాంకింగ్‌లో కంప్యూటర్ల వాడకం, బ్యాంకింగ్ యూజర్ టెక్నాలజీకి సంబంధించిన అంశాలు, మొబైల్ యాప్‌లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ నిర్వహణ విశేషాలు, నూతన సాఫ్ట్‌వేర్ ఆవిష్కరణలు, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్ చెయిన్ మేనేజ్‌మెంట్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి అంశాలు బాగా చదవాలి. ఇందులో మంచి మార్కులు సాధించడానికి ఐబీపీఎస్ క్లర్క్, పీవో, ఎస్‌బీఐ పీవో, క్లర్క్ గత ప్రశ్నపత్రాలను చదవాలి.

4) **ఇంగ్లిష్ లాంగ్వేజ్**

- బ్యాంకింగ్ పరీక్షల్లో ఇంగ్లిష్‌కు అధిక వెయిటేజీ కేటాయించారు. ప్రిలిమ్స్‌లో ఇతర రెండు విభాగాలకు సమానంగా 30 ప్రశ్నలకు 30 మార్కులు కేటాయించడం గమనార్హం.
- ఇంగ్లిష్ లాంగ్వేజ్‌లో గ్రామర్-నాన్ గ్రామర్ పార్ట్‌ను గుర్తించి, ముందుగా నాన్‌గ్రామర్ టాపిక్స్‌ను ఎంచుకొని సాల్వ్ చేయాలి. ఈ విభాగం నుంచి రీడింగ్ కాంప్రహెన్షన్, ప్రిపోజిషన్స్, ఫిల్లింగ్ ది బ్లాంక్స్, క్లోజ్డ్ టెస్ట్, సెంటెన్స్ కరెక్షన్స్, ఇడియం అండ్ ఫ్రేజెస్, మిర్రర్ డైరెక్షన్స్, సెంటెన్స్ రీ అరెంజ్‌మెంట్ వంటి అంశాలపై దృష్టిపెట్టాలి.
- బ్యాంకింగ్‌లో ఇంగ్లిష్ లాంగ్వేజెస్ చాలా కీలకం. సాధారణంగా విద్యార్థులు ఈ విభాగాన్ని తేలికగా తీసుకుంటారు. కానీ ఈ నిర్లక్ష్య ధోరణి వల్ల క్వాలిఫయింగ్ మార్కుల్లో తేడా వచ్చే అవకాశం కూడా ఉంది. కాబట్టి ఇంగ్లిష్ విభాగాన్ని కూడా కచ్చితంగా ప్రాక్టీస్ చేయాలి.
- ఈ విభాగంలో మంచి మార్కులు సాధించడానికి ఇంగ్లిష్ పోటీ పరీక్షల పుస్తకాలు, ఇంగ్లిష్ దినపత్రికలు, మంత్లీ మ్యాగజైన్లు చదవాలి. సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి. వొకాబులరీ, ఇడియమ్స్ అండ్ ఫ్రేజెస్, ఎస్సే టాపిక్స్‌ను నోట్ చేసుకోవాలి. ప్రతిరోజూ 20-30 ప్రశ్నల మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

5) **జనరల్ అవేర్‌నెస్**

- ఇది మెయిన్స్‌లో మాత్రమే ఉండే విభాగం. దీన్ని మూడు భాగాలుగా విభజించి చదవాలి. అవి..

ఎ. బ్యాంకింగ్ అవేర్‌నెస్
బి. ఫైనాన్షియల్ అవేర్‌నెస్
సి. కరెంట్ అఫైర్స్

**బ్యాంకింగ్ అవేర్‌నెస్:** దీనిలో బ్యాంకింగ్ పదజాలం, బ్యాంకుల నిర్వహణ, బ్యాంకింగ్ వ్యవస్థ వంటి అంశాలతో పాటు ఆర్‌బీఐ త్రైమాసిక అంశాలు, మానిటరీ పాలసీ మీటింగ్ విశేషాలు, కీ పాలసీ రేట్లు, నూతన బ్యాంకింగ్ విధి విధానాల, బ్యాంకుల విలీనాలు, కొత్త బ్యాంకుల పనితీరు అంశాలు, మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లు వంటివి చాలా ముఖ్యమైనవి.


**ఫైనాన్షియల్ అవేర్‌నెస్:** దీనిలో ఆర్థిక అంశాలు ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ విశేషాలు, రూ.2000 నోటు రద్దు, స్టాక్ మార్కెట్ విశేషాలు, జీఎస్టీ కేంద్ర, రాష్ట్రాల వాటా, ఫారెక్స్ రిజర్వ్ సూచీ అంశాలు, అంతర్జాతీయ ఆర్థిక అంశాలు, 16వ ఆర్థిక సంఘం ఏర్పాటు వంటి ముఖ్యమైనవి.

**కరెంట్ అఫైర్స్:** బ్యాంకింగ్‌కు సంబంధించిన గత ఆరు నెలల విశేషాలతో పాటు జాతీయ-అంతర్జాతీయ ముఖ్యాంశాలపై ఫోకస్ పెట్టాలి.

- కరెంట్ అఫైర్స్ కోసం వార్తల్లోని వ్యక్తులు, 5 రాష్ట్రాల ఎన్నికలు, నూతన ముఖ్యమంత్రులు, జాతీయ-అంతర్జాతీయ సంస్థలు-సదస్సులు, ముఖ్యమైన తేదీలు, పుస్తకాలు-రచయితలు, క్రీడలు- ఒలింపిక్, ఆసియా, వరల్డ్ కప్-2023, ఫిఫా-2023, వింబుల్డన్ వంటివి కీలకం.
- భారత న్యాయవ్యవస్థలో మార్పులు, సుప్రీంకోర్టు కేసులు, నూతన పార్లమెంట్ భవనం, జీ20, జీ7, జీ4, బ్రిక్స్, ఆసియాన్, ఎస్‌సీవో, క్వాడ్ వంటి సదస్సుల నిర్వహణ, వాటి లక్ష్యాలను చదవాలి. ఈ విభాగంలో మంచి మార్కులు సాధించాలంటే దినపత్రికలు, మాస సంచికలు బాగా చదవాలి.

### చిట్కాలు

1) ప్రతి అభ్యర్థి తనకు అనుకూలంగా స్టడీ ప్లాన్ చేసుకొని, దాన్ని పాటించాలి.
2) బ్యాంక్ పరీక్షలకు వేగం, కచ్చితత్వం చాలా ముఖ్యం. ఇవి నిత్యసాధనతోనే సాధ్యమవుతుంది.
3) ప్రతి సబ్జెక్టుకు సొంత నోట్స్ ప్రిపేర్ చేసుకోవాలి.
4) ప్రతి టాపిక్‌లో ముఖ్యమైన అంశాలు ఏంటో తెలుసుకొని ప్రాక్టీస్ చేయాలి.
5) రోజూ మోడల్ పేపర్ పేపర్ ప్రాక్టీస్ చేస్తే స్పీడ్ మ్యాథ్స్, సూత్రాలు, షార్ట్‌కట్స్ మెథడ్స్ సులభంగా సాల్వ్ సాల్వ్ చేయవచ్చు.
6) నిత్యం ఎస్‌బీఐ పరీక్షపై ధ్యాస పెట్టాలి.
7) కరెంట్ అఫైర్స్, బ్యాంకింగ్ అవేర్‌నెస్‌కు ప్రత్యేక సమయం కేటాయించి చదవాలి.
8) సుమారు 100 మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేస్తే ఉద్యోగం సొంతం అవుతుంది.




**మధు కిరణ్**
డైరెక్టర్
ఫోకస్ అకాడమీ
హైదరాబాద్
9030496929

## పరీక్షల నిర్వణలో ఎన్‌టీఏ టాప్



నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) పరీక్షల నిర్వణలో ప్రపంచంలోనే రెండోస్థానంలో నిలిచింది. ఈ ఏడాది అభ్యర్థుల రిజిస్ట్రేషన్‌లు అత్యధికంగా 1.12 కోట్లకు చేరాయి. ప్రపంచంలోని టెస్టింగ్ ఏజెన్సీల్లో చైనాకు చెందిన గవోకవో 1.29 రిజిస్ట్రేషన్లతో మొదటి స్థానంలో ఉండగా దాని తర్వాతి స్థానంలో ఎన్‌టీఏ నిలిచింది. అదేవిధంగా 2023 సంవత్సరానికి గవోకవోలో రిజిస్ట్రేషన్లు చేసుకున్నవారిలో 85 శాతం పరీక్షలకు హాజరవగా ఎన్‌టీఏలో 77.3 శాతం నమోదైంది. కానీ పరీక్షలు నిర్వహించే సబ్జెక్టుల సంఖ్యా పరంగా గవోకవో కంటే ఎన్‌టీఏ ముందంజలో ఉంది. గవోకవో కేవలం 9 సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తే ఎన్‌టీఏ ఆధ్వర్యంలో ఏకంగా 380 సబ్జెక్టులకు 34 రకాల పరీక్షలు నిర్వహిస్తుంది. నోటిఫికేషన్ విడుదల దగ్గరి నుంచి పరీక్షల ఫలితాలు వెల్లడయ్యే వరకు ప్రణాళిక ప్రకారం సమయానుకూలంగా నిర్వహిస్తుంది. దేశంలోని ప్రధాన విశ్వవిద్యాలయాల ప్రవేశ, ఉద్యోగ పరీక్షలను ఎలాంటి అవకతవకలు లేకుండా నిర్వహిస్తున్నామని ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్ సుబోధ్‌కుమార్ సింగ్ వెల్లడించారు. ఇటీవల హర్యానా ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగ పరీక్షల్లో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ, ఏఐ సాంకేతికతను ఉపయోగించామని వివరించారు.